31న పాత వాహనాల వేలం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: కలెక్టరేట్‌లోని పాత వాహనాలు ఈనెల 31వ తేదీన ఉదయం 11 గంటలకు కలెక్టరు కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి వారి సమక్షంలో బహిరంగ వేలం వేయనున్నట్లు డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన వారు రూ.10వేలు జిల్లా రెవెన్యూ అధికారి పేరు మీద డిడి కట్టాలని, ఇతర వివరాలకు డిఆర్‌ఓ ఛాంబర్‌లోని ప్రోటోకాల్ విభాగంలో సంప్రదించాలని తెలిపారు.

జల్లికట్టు నిర్వహిస్తే కఠిన చర్యలు

జూదం, లాటరీ విక్రయాలపై ప్రత్యేక దృష్టి
ఎర్రచందనం, నాటుసారా,
ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం
క్రైమ్ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్‌పి రిషాంత్‌రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జల్లికట్టు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని, జూదం ఆడే వారిపై కేసులు లాటరీ విక్రయదారులపై ప్రత్యేకదష్టి పెట్టాలని, ఎర్రచందనం, నాటుసారా, ఇసుక అక్రమ రవాణ నేరస్తుల పై ఉక్కుపాదం మోపాలని, పిడి యాక్ట్‌లు ప్రయోగించాలని నెలవారీ నేరసమీక్ష కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఎస్పీ వై.రిశాంత్‌రెడ్డి తెలిపారు. జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్పైలతో మంగళవారం ఎస్పీ జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నెలవారీ నేరసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ 2021 నుండి పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ -నాన్ గ్రేవ్ కసులు, మర్డర్, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్, 102 కేసులు, సైబర్ నేరాలు, ఇతర కేసులను సమీక్షించారు. పోలీస్‌స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరాతీసి కేసుల ఫైల్స్, రికార్డ్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల చేదింపునకు, పరిష్కారానికి, నేరనియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. పెండింగ్ కేసులపై ప్రత్యేకశ్రద్ధ వహించి త్వరితగతిన పరిష్కరించడంతో పాటు రోడ్డు ప్రమాదాలు మరింత తగ్గించే విధంగా నివారణకు మెరుగైన చర్యలు చేపట్టాలని, ఎన్ఫోర్స్మెంట్ పెంచి చట్టవ్యతిరేక, అసాంఘీక కార్యక్రమాల అడ్డుకట్ట వేయాలన్నారు. గంజాయి అక్రమరవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘాపెట్టి కఠినచర్యలు, మాదకద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న వాహనాలను త్వరితగతిన వేలం వేయాలన్నారు. మహిళా పోలీసులచే మహిళలకు, విద్యార్థులకు సమాజంలో జరిగే నేరాలపట్ల సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సులు నిర్వహించి వారిని చైతన్య పరచాలని సూచించారు. మహిళా పోలీసులకు కేటాయించిన టాస్కులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించేలా మానిటర్ చేయాలని ఆదేశించారు. అలాగే గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా, విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని, మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

పోలీస్ అధికారులకు క్యాష్ రివార్డును అందిస్తున్న ఎస్‌పి రిషాంత్ రెడ్డి

ట్యాబుల పంపిణీ

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసిన మంత్రి రోజా

ప్రజాశక్తి- నగరి: రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడాశాఖ మంత్రి ఆర్‌కె.రోజా నగరి పట్టణంలోని పిసిఎన్.హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులను మంగళవారం పంపిణీ చేశారు. సమావేశంలో మంత్రి రోజా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేకుండా పిల్లలు చదువు కోవడానికి ఇబ్బందులు పడేవారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వపాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ విద్యాకంటెంట్‌తో ట్యాబులు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో డీఈఓ విజయేంద్ర, ఎంఈఓ శ్రీదేవి, ఎంపిడిఓ చంద్రమౌళి, నగరి మున్సిపల్ చైర్‌పర్సన్ నీలమేఘం, వైస్‌చైర్మన్ బాలన్, ఎంపీపీ భార్గవిభాస్కర్, కౌన్సిలర్లు మునికష్ణ, బిడి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పులిచెర్ల: మండలంలోని ఎర్రపాపిరెడ్డిగారిపల్లి, పులిచెర్ల ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం ట్యాబులు పంపిణీ చేశారు. జడ్పీటీసీ సభ్యులు మురళీధర్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వబడుల్లో మెరుగైనవిద్యను అందించేందుకు ప్రభుత్వం ఎనలేని కషి చేస్తోందని అన్నారు. ఇందులో భాగంగా 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో అప్లోడ్ చేసిన ట్యాబులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఎంఇఓ సిద్ధరామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు

ప్రత్యేక శ్మశాన వాటికల జీవో జారీ



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం, మంత్రి

డిప్యూటి సిఎం : నారాయణ స్వామి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నవరత్నాల సంక్షేమ పథకాల అమలులో భాగంగా రెండోసారి లబ్దిదారులకు చేకూర్చే కార్యక్రమాన్ని రాష్ట్రముఖ్యమంత్రి మంగళవారం తాడేపల్లెలోని తన క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్రసాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డప్ప, జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, రాష్ట్ర విదేశీవ్యవహారాల ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్రరెడ్డి, ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎమ్మెల్సీ భరత్, నగర మేయర్ అముద, ఆర్టీసీ వైస్‌చైర్మన్ విజయానందరెడ్డి, టిటిడి పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, జడ్పీ వైస్‌చైర్మన్ రమ్య, డీఆర్డీఏ పిడి తులసి, మెప్మా పిడి రాధమ్మ, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, చిత్తూరు ఆర్డీఓ రేణుక, జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకష్ణ, బీసీ వెల్ఫేర్ అధికారి రబ్బానీ బాష, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ద్వైవార్షిక నవరత్నాల సంక్షేమ పథకం అమలులో భాగంగా నగదును రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి అర్హుల ఖాతాలకు చేసారని తెలిపారు. అర్హులను గుర్తించడంలో జిల్లా కలెక్టర్లు చిత్తశుద్ధితో పనిచేసినందుకు ముఖ్యమంత్రి వారిని అభినందించారని తెలిపారు. అర్హులైన వారికి రేషన్ కార్డులను మంజూరు చేయడంలో భాగంగా జిల్లాలో 2,670 కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపారు. 300యూనిట్లు అంతకంటే పైబడి విద్యుత్ వినియోగం జరిగి ఉంటే అట్టి వారికి నోటీసులు ఇవ్వడం జరుగుతున్నదని, అపోహలను నమ్మవద్దని, లోటు పాట్లు ఉంటే వాటిని సవరించి అర్హత ఉన్న వారికి సంక్షేమ పథకాల లబ్ది చేకూరుతుందని తెలిపారు. చిత్తూరులో మూతబడ్డ పాలడైరీని పునరుద్ధరించి అమూల్ సంస్థకు అప్పగించి పాడిరైతులకు మేలు చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. స్వతంత్ర్యానికి ముందు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రత్యేకంగా స్మశాన వాటికల ఏర్పాటుకు జీవోను జారీ చేసిన ఘనత ముఖ్యమంత్రిదని అన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధి జగనన్న ధ్యేయం

డిప్యూటి సిఎం నారాయణస్వామి

ప్రజాశక్తి- శ్రీరంగరాజపురం: సమాజంలో కులమతాలకు అతీతంగా అన్నివర్గాల అభివద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని, అందుకే అన్నివర్గాల శ్రేయస్సు దష్టిలో ఉంచుకొని పలు సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని మంగుంట పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలపై మహిళలతో మాట్లాడారు. గ్రామస్థాయిలో మహిళల సమస్యలు ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. సమస్యలున్న శాఖల అధికారులతో ప్రజల సమస్యలకు ముఖాముఖి సమాధానం ఇప్పించారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో అన్నివర్గాల సమస్యలను విన్నారని అందుకే అందరికీ ఆమోద యోగ్యమైన పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. కార్యక్రమానికి జెడ్‌పిటిసి రమణ ప్రసాద్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి గురువారెడ్డి, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి, నాయకులు శేషాద్రి రెడ్డి, జనార్దన్, కుప్పయ్య, సర్పంచులు ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు పైపులైన్ లీకేజీలపై అవగాహన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చెన్నై నుంచి బెంగుళూరు వెళుతున్న ఆయిల్ పైపులైన్ గ్రామాలను అనుకున్న పరిస్థితిల్లో లీకేజీ ప్రమాదం జరిగితే దాన్ని ఎలా ఎదుర్కోవాలనే అంశం పై ఈ నెల 28న పాలసముద్రం మండలం ఆముదాల గ్రామంలో మాక్‌డ్రిల్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం డిఆర్‌ఓ ఛాంబర్ వద్ద గల సమావేశ మందిరంలో పాలసముద్రం మండలం ఆముదాల గ్రామంలో మాక్‌డ్రిల్ నిర్వహణకు సంబంధించి ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకష్ణారెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివశంకర్ రెడ్డి, పదవ బెటాలియన్ ఎన్‌డిఆర్‌ఎఫ్ టీమ్ లీడర్ హరీష్, ఐఓసిఎల్ యూనిట్ హెడ్ అమిత్వా సర్దార్, డిస్ట్రిక్ట్ సర్వైలెన్స్ ఆఫీసర్ డాక్టర్ సుదర్శన్, డిసెక్షన్ డిప్యూటీ తహశీల్దార్ జయ ప్రకాష్, అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ చెన్నై నుండి బెంగుళూరు వెళుతున్న ఆయిల్ పైప్ లైన్ గ్రామానికి అనుకోని పరిస్థితిల్లో లీకేజీ ప్రమాదం జరిగితే దాన్ని ఎలా ఎదుర్కోవాలనే అంశం పై మరియు సమీప గ్రామాల ప్రజలను ఎలా కాపాడాలనే అంశంపై మాక్‌డ్రిల్‌ను నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ మాక్‌డ్రిల్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా క్యాలెండర్ 2023ను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులకు మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి.శివయ్య, జిల్లా కార్యదర్శి హరిప్రసాద్‌రెడ్డి, జిల్లా కోశాధికారి దేవకుమార్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ బాలాజీరెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ దేవినేని నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జివి.చలపతిరెడ్డి, జాయింట్ సెక్రెటరీలు రవికుమార్, మనోజ్‌కుమార్, ఏపీజీఈఏ ఉమెన్‌వింగ్ జిల్లా ప్రెసిడెంట్ భాగ్య మేరీ, జిల్లా కార్యదర్శి లలిత, కోశాధికారి శైలజ జాయింట్ సెక్రెటరీస్ భగవద్గీత, రెడ్డమ్మ, చిత్తూరు తాలూకా ప్రెసిడెంట్ ఫిలిప్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న ఇన్చార్జి కలెక్టర్ వెంకటేశ్వర్లు

షెడ్డుకు చేరిన 108

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రులకు తరలించాల్సిన 108 వాహనాలు మరమ్మతులకు గురై షెడ్డు చేరింది. మండలంలోని 108 వాహనాలు తరచూ రిపేరు కావడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురైతున్నారు. ఇటీవల పలమనేరుకు చెందిన ఓ రోగిని కుప్పంకు 108 వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆగిపోవడంతో వాహనాన్ని షెడ్డుకు చేర్చారు. ప్రభుత్వం స్పందించి నూతన 108 వాహనాలను మంజూరు చేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

రక్తహీనత కలిగిన గర్భిణుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలి

ఇన్‌ఛార్జి కలెక్టర్ వెంకటేశ్వర్

ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షిస్తున్న ఇన్చార్జి కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : గర్భిణీ స్త్రీలలో ఎక్కువగా రక్తహీనత ఉంటోందని, వారి ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ వహించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో 16,568మంది గర్భిణులు ఉన్నారని ఇందులో 11వేల మందికి సంబంధించి అనీమియా ముక్తభారత్ కార్యక్రమం కింద హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 55శాతం మంది ఆరోగ్య పరిస్థితులు బాగా ఉన్నాయని, మరో 42శాతం మందికి కొంత తక్కువగా ఉన్నట్లు గుర్తించారని, రెండు శాతం మందికి ఎక్కువగా తక్కువ ఉన్నట్లు గుర్తించడం జరిగిందని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వివరించారు. ఈసందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీ స్త్రీలలో రక్తహీనత ఉండకూడదని, ఒకవేళ ఉన్నా వారికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఏవిధమైన చర్యలు చేపట్టడం జరిగితే వారి ఆరోగ్యం వద్ధి చెందుతుందనే విషయం పరిశీలించాలన్నారు. అంగన్వాడీ సెంటర్లలో వారికి మంచి ఆహారం ఇవ్వడంతో పాటు ఏఎన్‌ఎంలు నిత్యం వారికి అందుబాటులో ఉంటూ వారిలో ఎటువంటి ఆరోగ్య ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. అదేవిధంగా రక్తహీనతకు సంబంధించి చేసే పరీక్షలు మరింత పారదర్శకంగా చేయాలని, ఎటువంటి తప్పిదాలు ఉండకూడదని ఆధునిక పద్ధతుల ద్వారా చేయాలని అన్నారు. చిత్తూరు ఆసుపత్రిలో నెలరోజులపాటు సుమారు 500మంది గర్భిణీస్త్రీలు వస్తారని అధికారులు చెప్పారు. అందుకు ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ జనవరి నెలలో ఎంతమంది వస్తారనే విషయం క్షుణ్ణంగా పరిశీలించాలని, వచ్చే గర్భిణీ స్త్రీలలో ఎంతమందికి రక్తహీనత ఉందో గుర్తించి వారు ఏ ఆరోగ్య కేంద్రం పరిధి నుంచి లేదా ఏ గ్రామాల నుంచి వస్తున్నారనేది ఖచ్చితంగా తెలుసుకోవాలన్నారు. తద్వారా ఆ ప్రాంతంలో ఉన్న గర్భిణీ స్త్రీల ఆరోగ్యానికి లోపాలు ఏవైనా గుర్తించి వాటిని సవరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాంతీయ వైద్యశాలలో కూడా వచ్చే గర్భిణీ మహిళల ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలని ఏరియా ఆసుపత్రులలో కూడా రక్తహీనతను గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. రక్తహీనతను గుర్తించే విధానాలపై ఏఎన్‌ఎంలకు మరింత శిక్షణ టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఇవ్వాలని పారదర్శకంగా వారిలో ఉన్న రక్తహీనతను గుర్తించి నట్లయితే వారికి సరైన ఆహారం ఇవ్వవచ్చునని ఆవిధంగా వారిలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చేసుకోవచ్చు అన్నారు. డిసిహెచ్‌ఎస్ బీసీ కె.నాయక్, బిపిఎంఒ శ్రీనివాసరావు, రేణుక ప్రభ, ఉషశ్రీ పాల్గొన్నారు.

అవ్వాతాతలకు పంగనామాలు పెట్టిన సీఎం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఉన్నఫలంగా అవ్వ, తాతలకు అందజేస్తున్న పింఛన్లు, నిరుపేదలకు రేషన్‌కార్డులు రద్దు చేయడం దుర్మార్గమని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు సైతం పంగనామాలు పెట్టేందుకు సిద్ధపడతారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, సహాయ కార్యదర్శి టి.జనార్ధన్లు హెచ్చరించారు. మంగళవారం చిత్తూరు కలెక్టరేట్ వద్ద నగర సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తిరునామంతో వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.

డిఆర్‌ఓకు టిడిపి నేతల వినతి

అడ్డగోలు నిబంధనల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1,60,000మంది సామాజిక పెన్షన్లు తొలగిస్తూ నోటీసులు ఇవ్వడం అత్యంత కిరాతకమైన చర్య అని తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు డిఆర్‌ఓను కలిసి వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ అవ్వ, తాత, చెల్లి, వికలాంగులు వీళ్ళందరికీ నిబంధనలు పేరుతో నోటీసులు ఇచ్చి మీరందరూ పెన్షన్లకు అర్హులని 15రోజుల్లో మీరే నిరూపించుకోవాలని, పత్రాలు జారీ చేయటం మిక్కిలి దురదష్టకరం అన్నారు. గత తెలుగుదేశం హయాంలో క్రిస్మస్‌కి, సంక్రాంతికి, రంజాన్‌కి కానుకలు అందిస్తే ఈ ప్రభుత్వ హయాంలో నూతన సంవత్సర కానుకలుగా అవ్వ, తాతలకి పింఛన్లు తొలగిస్తున్నట్టు నోటీసులు ఇచ్చారని విమర్శించారు. మోహన్‌రాజ్, వెంకటేష్ యాదవ్, సునీల్ కుమార్‌చౌదరి, సురేష్, కందస్వామి, చిరంజీవి పాల్గొన్నారు.

డిఆర్‌ఓతో చర్చలు జరుపుతున్న తెలుగుదేశం నేతలు

రీసర్వేకు ప్రతిఒక్కరూ సహకరించండి

సమావేశంలో మాట్లాడుతున్న రీసర్వే డీటీ లీలావతి

ప్రజాశక్తి- కార్వేటినగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రీసర్వేకు ప్రతిఒక్కరూ సహకరించాలని రీసర్వే విభాగం డిప్యూటి తహశీల్దార్ లీలావతి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సీడీ కండ్రిగ సచివాలయం ఆరవణంలో రీసర్వేపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూములను రీసర్వే చేసుకోవడం వల్ల ఆక్రమణల నుంచి తమ భూమిని స్వాధీనం చేసుకోవచ్చని, అలాగే రీసర్వేల్లో పొందుపరిచిన క్యూఆర్ కోడ్ ద్వారా తమ భూమి వివరాలను సులభంగా గుర్తించ వచ్చు అన్నారు. గత వంద సంవత్సరాల తరువాత రీసర్వేకు ప్రభుత్వం ముందుకు రావడం రైతులు హర్షించదగ్గ విషయమని అన్నారు. గ్రామ సచివాలపరిధిలోని రైతులు ప్రతిఒక్కరూ తమ భూములను సర్వే చేయించుకోవడం వల్లా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆస్తిని కాపాడుకోవాలన్నారు. వీఆర్వో బాలుసింగ్, మాజీ సర్పంచ్లు వీరాస్వామి యాదవు, గోవిందస్వామి, ఆకులగోపి, ధన్‌రాజ్, పాల్గొన్నారు.

29వ తేదీకి ట్యాబుల పంపిణీ పూర్తికావాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

విద్యార్థులకు అందజేయాల్సిన ట్యాబులను యాక్టివేట్ చేసి 29వ తేదీ కంతా పంపిణీ చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం హెడ్మాస్టర్లు, ఎంఈఓలతో జూమ్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్ ఎట్టిపరిస్థితుల్లోనూ జిల్లాకు కేటాయించిన 21వేల ట్యాబులను యాక్టివేట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో 7,700 ట్యాబులను యాక్టివేట్‌చేసి పంపిణీ చేయాల్సి ఉందని అన్నారు. ఈకార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యార్థులకు పంపిణీ చేయాలని కోరారు. ఈసందర్భంగా చిత్తూరు, రామకుప్పం, నగిరి, పుంగనూరు, గంగాధర నెల్లూరు, పలమనేరు, బైరెడ్డిపల్లి మండలాలకు సంబంధించి యాక్టివేషన్ కార్యక్రమం వేగవంతం చేసి పంపిణీ 29వ తేదీ కంతా పూర్తిచేయాలని ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్ ఉంచకూడదని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయేందరరావు, ఉపవిద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కుప్పంలో

కార్మిక చైతన్య యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: జనవరి 2 నుంచి 4 వరకు భీమవరంలో సిఐటియు రాష్ట్ర 16వ మహా సభలు ప్రారంభమ వుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని మూడు కేంద్రాల నుంచి సిఐటియు రాష్ట్ర జాతాలు ప్రారంభం కానున్నాయని సిఐటియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో తెలిపారు. 28వ తేదీ ఉదయం కుప్పంలో జాతాను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. అజయ్ కుమార్ ప్రారంభిస్తారని, హిందూపురం నుంచి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్ ప్రారంభిస్తారని, శ్రీకాకుళం జిల్లా మందస నుంచి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు, సిఐటియు అఖిలభారత ఉపాధ్యక్షులు బేబీ రాణిలు ప్రారంభిస్తారని తెలిపారు. కుప్పం నుంచి ప్రారంభమయ్యే జాత 28వ తేదీ బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు తిరుపతి చేరుకుంటుందని హరే రామ హరే కష్ణ రోడ్డులోని అటవీ కార్మికుల నిరాహార దీక్షా శిబిరం వద్ద సభను నిర్వహిస్తామని, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం జాత అన్నమయ్య జిల్లాకు వెళుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. జాతకు సీఐటీయూ రాష్ట్ర నేతలు పి. అజయ్ కుమార్, కటారి అజయ్ కుమార్, దయా రమాదేవిలు నాయకత్వం వహిస్తారని తెలిపారు.

ఏనుగుల దాడిలో చెరకు తోట ధ్వంసం

ప్రజాశక్తి- సోమల: మండలంలోని అన్నెమ్మగారిపల్లి పంచాయతీ ఎర్రగుంతలపల్లి గ్రామానికి చెందిన రమణారెడ్డి అనే రైతు రెండు ఎకరాలలో సాగుచేసిన చెరకుతోట పొలం వద్దనే ఉన్న ఐదు కొబ్బరి చెట్లను ఆరు ఏనుగుల గుంపు దాడి చేసి ధ్వంసం చేసినట్టు రైతు తెలిపారు. సోమవారం అర్ధరాత్రి ఏనుగుల దాడి జరిగినట్టు మంగళవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి పరిశీలించగా దాదాపు రెండు లక్షల మేర నష్టం జరిగిందని రైతు ఆవేదనతో తెలిపారు. ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన తనకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

దాడిలో ధ్వంసమైన చెరకు తోట

టిటిడికి 20టన్నుల కూరగాయల వితరణ

ప్రజాశక్తి- పలమనేరు: కర్ణాటక రాష్ట్రం బెంగళూరు సిటీ మార్కెట్ కళాసపాలెం నుంచి తిరుమల శ్రీవారి ఆలయానికి వైకుంఠ ఏకాదశి సందర్భంగా పురస్కరించుకొని 20టన్నుల కూరగాయలను ఉచితంగా అందజేశారు. స్వామివారి ప్రసాదాలలో నిత్యాన్న దానంనకు ఉపయోగించుకునే విధంగా కూరగాయలను తరలించామని శ్రీవారి సేవకుడు కాపుపల్లి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తరలించారు. ఈకార్యక్రమంలో బెంగళూరు సిటీ మార్కెట్‌కు చెందిన సురేష్, మధు, గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్, పలమనేరు పట్టణానికి చెందిన సోమశేఖర్ నాయుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

పౌరవిద్యుత్ ఉత్పత్తి తయారీపై ప్రత్యేక తరగతులు

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని మదర్ థెరిసా విద్యాసంస్థలలో చదువుతున్న ఇంజనీరింగ్ విభాగంలో మంగళవారం పౌర విద్యుత్తు తయారీలో భాగంగా ప్రత్యేక తరగతుల ప్రారంభించినట్లు కరస్పాండెంట్ రవీంద్రబాబు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో విద్యుత్ అవసరాలు ఎక్కువ కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అయితే దీనికి సరిపడా విద్యుత్తు తయారు కాకపోవడంతో విద్యుత్తు చాలడం లేదని ఈ నేపథ్యంలో పౌరవిద్యుత్తు తయారుచేసి ఉపయోగించుకోవచ్చని ఇందులో భాగంగానే కళాశాల విద్యార్థులకు ఈ తరగతులు ప్రారంభించమని తెలిపారు. తమ ప్రాంగణంలో పౌరవిద్యుత్తు తయారుచేసి ఉపయోగించుకుంటామని దీంతో ఈ పౌరవిద్యుత్తు తయారీపై విద్యార్థులు కూడా అవగాహన ఉండి వారు ఉపయోగాలకు నిమిత్తం తయారు చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. తరగతులు పది రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

రుణాలు కట్టించే బాధ్యత సంఘమిత్రలదే..

ప్రజాశక్తి- పాలసముద్రం: మండలపరిధిలో బ్యాంకు లింకేజీ నుంచి తీసుకున్న రుణాలను కంతులు ప్రకారం సక్రమంగా చెల్లించి సంఘాన్ని ఏ గ్రేడ్ తేవాల్సిన బాధ్యత సంబంధిత సంఘమిత్రపై ఉందని ఐకెపి ఏపిఎం ఫరీద్ మస్తాన్ తెలిపారు. మంగళవారం ఐకెపి కార్యాలయంలో సంఘమిత్రలకు, ఐకెపి సిబ్బందికి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐకెపి ఏపిఎం మాట్లాడుతూ ప్రభుత్వం డ్వాక్రా సంఘాల ద్వారా ఇస్తున్న వడ్డీ లేని రుణాలను సక్రమంగా పంతులు ప్రకారం చెల్లిస్తే ఆ సంఘం ఏగ్రేడ్‌లో ఉంటుందని తెలిపారు. సంఘం ఏగ్రేడ్‌లో ఉంటే బ్యాక్ లింకేజీ రుణాలు ఒక సంఘ సభ్యురాలికి రూ.1,50,000ల ఇస్తారని తెలిపారు. ఉన్నతి, శ్రీనిధి రుణాలు కూడా రికవరీ చేయాల్సిన బాధ్యత సిసి, సంఘమిత్రాలపై ఉందని తెలిపారు. ఫుడ్‌ప్రొడక్షన్‌పై వడ్డీలు లేని రుణాలు ఇస్తున్నారని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సిసి చిరంజీవి, సంఘమిత్ర మురుగయ్య, శోభ, మంజుల, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పాత చీరలతో పగ్గాలు

జీవనోపాధి కోసం వలస కూలీల పాట్లు

ప్రజాశక్తి- గంగవరం: జీవనోపాధి కోసం ఏదో ఒక వత్తి నేర్చుకొని రాష్ట్రాలు దాటి గ్రామాల వెంబడి పనులు చేసుకుంటూ ఏడాదికోసారి తమ సొంత గూటికి చేరుకుంటున్నామని బెంగాల్‌కు చెందిన వలస కూలీ ఆరోగ్యరాజు తెలిపారు. పొట్టకూటి కోసం కుటుంబసమేతంగా పాత చీరలు, గోనె సంచులతో పశువుల కోసం పగ్గాలు తయారు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. సొంత ఊరిలో పిల్లలను చూసుకునే వారు లేక వారి వెంటబెట్టుకుని గ్రామాల వెంబడి తిరుగుతూ పగ్గాలు తయారుచ ఏసి అమ్ముకుంటున్నారు. ఈ పని ద్వారా రోజుకు రూ.500 నుంచి 1000లు వరకు సంపాద ఉంటుందని, వ్యాపారం లేకపోతే జీవనం కష్టంగా జరుగుతుందని అన్నారు. పండుగ రోజుల్లో, శుభకార్యాలకు మాత్రమే తమ సొంత గ్రామానికి చేరకుంటామని మళ్లీ జీవనం కోసం వలస ప్రారంభిస్తామని చెబుతున్నాడు. దీని వలన తమ బిడ్డలు చదివించలేక ఇదే వృత్తిలో ఎంచుకుని జీవనం సాగిస్తున్నామని తెలిపారు.

టిడిపి వస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది

గాలి భానుప్రకాష్

ప్రజాశక్తి - నగరి: వైసీపీ పాలనలో అన్ని రంగాలలో సర్వనాశనం అయిన ఆంధ్రప్రదేశ్‌ను బాగుపరచాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమవుతుందని నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం నగరి రూరల్ మండలం క్రిష్ణరామాపురం పంచాయతీలో వైసీపీ పాలనలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పాడైనరోడ్లు, వీధిదీపాలు మరమ్మతులు చేసే పరిస్థితి లేదని, యువతకు ఉద్యోగాలు లేక రోడ్డున పడుతున్నారని అన్నారు. పేదప్రజల పింఛన్లు తొలగించి అన్యాయం చేస్తున్నారని, పన్నులభారం మోపుతూ, చివరికి చెత్తమీద పన్ను వేసిన చెత్త ప్రభుత్వం వైసీపీ అని విమర్శించారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని బాగుచేయాలంటే సైకిల్ పాలన రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, రాష్ట్ర టిఎన్‌టియుసి సెక్రటరీ బాలాజీ, జవహర్ రెడ్డి, ఏలుమలైరెడ్డి, బాలసురేష్, తెలుగు రైతు నియోజకవర్గ ఉపాధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, ఉదయ్ కుమార్‌రెడ్డి, పయని, రోశిరెడ్డి, మునస్వామి, గోవిందరెడ్డి, అశోక్, వేణు, మధు, నారాయణస్వామి, మణి పాల్గొన్నారు.

'మంత్రి అడుగు జాడల్లోనే నడుస్తాం'

ప్రజాశక్తి- కార్వేటినగరం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివద్ధికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అడుగుజాడల్లోనే నడుస్తామని మాజీ సర్పంచ్ ధర్మయ్య అన్నారు. మంగళవారం ఎంపీపీ కార్యాలయంలో ఆళత్తూరు పంచాయతీ పరిధిలోని పార్టీ కార్యకర్తలు నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజల కోసం అహర్నిశలు కషిచేస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామికి వ్యతిరేఖంగా నాయకులను, కార్యకర్తలను రెచ్చగొడుతున్న బండి జగదీష్ పార్టీ నుంచి వెంటనే వైదొలగాలని మంత్రి తరఫున తీసుకున్న హోదాలకు రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి హోదాలో ఉంటూ సామాన్య కార్యకర్తను కూడా అభిమానంగా పలకరించే మంత్రికి వ్యతిరేకంగా పనిచేయడం సబబుకాదన్నారు. మండంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఏకతాటిపై ఉంటూ పార్టీ విజయానికి కషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రామిరెడ్డి, నాయకులు సర్వేశ్వర్, చిన్ని, శ్రీనివాసులు నాయుడు, ఈశ్వర్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి, లతీష్, ఆనంద్, కుమార్ పాల్గొన్నారు.

తిరుమలలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాశక్తి - తిరుమల: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళ వారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఆలయ శుద్ధి అనంతరం స్వామి సర్వదర్శనానికి భక్తులను అనుమతించారు. వచ్చే నెల 2వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరు మంజనం కార్యక్రమాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించింది. ఉదయం 6 నుంచి 11 గంటల వరకూ ఆలయ శుద్ధి కొనసాగింది. ఏడాదిలో నాలుగుసార్లు.. ఉగాది, ఆణివారి ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం రోజున కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా ముందుగా స్వామి వారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచారు. ఆనంద నిలయం నుంచి బంగారు వాకిలి వరకు.. శ్రీవారి ఆలయం లోపల ఉన్న ఉపాలయాలు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి వంటి అన్ని వస్తువులను నీటితో శుభ్రం చేశారు. శుద్ధి కార్యక్రమం పూర్తయిన తర్వాత నామపుకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలు కలిపిన పరిమళ ద్రవ్యాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామి వారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేకపూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు చేపట్టారు. పూజా కార్యక్రమాల తర్వాత ఉదయం 11 గంటలకు స్వామి వారి సర్వదర్శనానికి భక్తులను అనుమతించారు.

ఏడాదిలో నాలుగుసార్లు ఆలయ శుద్ధి చేపట్టడం ఆనవాయితీ వస్తోందని టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. తిరుపతిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 9 కౌంటర్లలో వైకుంఠ ద్వార దర్శనాలు జారీ చేస్తున్నట్లు చెప్పారు. రోజుకు 50వేల టిక్కెట్ల చొప్పున సర్వదర్శనం టైం స్లాట్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. 5 లక్షల టిక్కెట్లు పూర్తయ్యే వరకు జారీ కొనసాగుతుందన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకునేందుకే బైజూస్

జిల్లా ఉపవిద్యాధికారి చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: సాంకేతికను అందిపుచ్చుకునేందుకే బైజుస్ యాప్ అని జిల్లా ఉపవిద్యాధికారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు బైజుస్ యాప్ ఇన్‌స్టాల్ చేసిన ట్యాబులపై అవగాహన కార్యక్రమం ఇంచార్జ్ హెచ్‌ఎం రాధాకష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యపై పోటీతత్వం ఏర్పడుతున్నదని రాష్ట్రప్రభుత్వం దాన్ని గుర్తించి ప్రభుత్వ బడిలో చదివే పేదవిద్యార్థులకు బైజూస్ యాప్ ద్వారా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు ట్యాబులను పంపిణీ చేసిందని అన్నారు. మన రాష్ట్రంలో నూతన విద్యావిధానాన్ని 8వ తరగతి నుంచి ప్రారంభించి రాబోవు తరానికి సాంకేతికతవిద్య అలవరచుకునేందుకు తయారు కావాలన్నదే మన రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం నూతన విద్యావిధానాన్ని అలవరచుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఉపాధ్యాయులు ప్రసాద్‌రెడ్డి, గణేష్‌కుమార్, జగన్నాథం, స్వామినాయుడు, హేమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి: ఎంపీడీవో


నరసింహపురంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

ప్రజాశక్తి -పాలసముద్రం: మండలపరిధిలోని గ్రామసచివాలయ ఉద్యోగులు సమయపాలన తప్పకపాటించాలని ఎంపీడీవో ఎస్.విద్యావతి తెలిపారు. మంగళవారం ఆముదాల, నరసింహపురం, బాలకష్ణాపురం గ్రామసచివాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ సచివాలయం ఉద్యోగులు బయోమెట్రిక్‌తోనే హాజరు నమోదు చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి మరుగునీటి కాలువలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలి, తాగునీటి ట్యాంకులో క్లోరినేషన్ కలపాలని సూచించారు. దోమలవద్ధి సంతకొండ సాయంత్రం మలతిన్ మందులు పిచికారి చేయాల్సిన బాధ్యత సంబంధిత గ్రీన్ అంబాసిడర్‌పై ఉందని తెలిపారు. ముఖ్యంగా క్లోరినేషన్, పారిశుధ్య కార్యక్రమం వంటి వాటి రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి రమేష్, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా కుప్పం ఇంజినీరింగ్ కళాశాల వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి- కుప్పం: ఇంజనీరింగ్ కళాశాలలో బిసిఎన్ విద్యాసంస్థల వ్యవస్థాపక దినోత్సవంతోపాటు బిసిఎన్ విద్యాసంస్థల అధినేత బీసీ నాగరాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ అధినేత బీసీ.నాగరాజు మాట్లాడుతూ విద్యావంతులు చేయలనే సంకల్పంతో బిసిఎన్ విద్యాసంస్థలను స్థాపించడం జరిగిందన్నారు. ఈకళాశాలలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు దేశదేశాలలో ప్రముఖ సంస్థలలో పనిచేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా తమ విద్యాసంస్థలు పనిచేస్తున్న సుమారు 410మంది బోధన, బోధనేతర సిబ్బంది సంక్షేమమే తన ధ్యేయమని ప్రముఖ యాక్సిస్ బ్యాంక్ ద్వారా 'బీసీఎన్ గ్రూప్స్ ఇన్సూరెన్స్ స్కీమ్' ప్రవేశపడుతున్నామని తెలిపారు. ఇందులో ప్రతి సిబ్బందికి రూ.5లక్షల వరకు ఇన్సూరెన్స్ కవరేజ్ కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే పిఇఎస్ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని, ఇందులో 29 యూనిట్స్ బ్లడ్ దానం చేసినట్టు వారు తెలిపారు. అదేవిధంగా గుడిపల్లి మోడల్ స్కూల్‌లోని గర్ల్స్ హాస్టల్‌కు బిసిఎన్ విద్యాసంస్థల తరపున వాటర్ ప్యూరిఫైయర్‌ను వితరణగా ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో బిసిఎన్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ భాస్కరన్, కుప్పం డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సుధారాణి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సుప్రియ, పిఆర్ఓ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- నగరి: 'వినియోగదారుల హక్కుల రక్షణ' అనే అంశంపై జిల్లా వినియోగదారుల ఫోరం నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలలో నగరి ప్రభుత్వ డిగ్రీకళాశాలలోని రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని డి.మీనాక్షి ప్రథమ బహుమతిని, బీకాం (సీఎ) మొదటి సంవత్సరం చదువుతున్న పీ.వెన్నెల తతీయ బహుమతి సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వేణుగోపాల్ తెలపారు. చిత్తూరు జిల్లాస్థాయిలో పివికేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 23వ తేదీన ఈపోటీలు నిర్వహించారని, తదుపరి రాష్ట్రస్థాయిలో 24న నిర్వహించారని కళాశాల వినియోగదారుల కన్వీనర్ డాక్టర్ ఈ.గోపి తెలియజేశారు. కళాశాల విద్యార్థినులు ప్రథమ, తతీయ స్థానాలు సాధించినందుకు ప్రిన్సిపాల్, కళాశాల వినియోగదారుల విభాగం కన్వీనర్ విద్యార్థులను అభినందించారు.

రామకుప్పం: మండల పరిధిలోని ఆనిగానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్కూల్ గేమ్స్‌కు అండర్ -14 హాకీ, ఫుట్‌బాల్, షూటింగ్ బాల్ ఉమ్మడి జిల్లా సెలక్షన్స్‌లో పాల్గొని జిల్లా జట్లకు ఎంపికయ్యారు. షూటింగ్ బాల్‌లో 9వ తరగతి విద్యార్థి మురళి, హాకీ పోటీలలో 8వ తరగతి అనూష, 7వ తరగతి విఘ్నేష్, ఫుట్ బాల్‌లో 8వ తరగతి నవ్య, రమ్యలు ఎన్నికైనట్లు వ్యాయామ దర్శకుడు నరేష్‌బాబు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో మొదటిస్థానం రావాలని, స్కూల్ కమిటీ ఛైర్మన్ కష్ణమూర్తి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం ఇంద్ర ప్రకాష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకుడు నరేష్‌బాబును అభినందించారు.

సంక్షిప్త వార్తలు

జీఎస్టీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జీఎస్టీ ఉపాధ్యాయులుగా కొనసాగుతున్న ఇంటర్ కమాటి టీసీ అర్హత కలిగిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఏపీటీఎఫ్ 257 ఉపాధ్యాయ సంఘం నాయకులు మంగళవారం జిల్లా ఖజానా అధికారాన్ని కలిసి వినతి చేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపీనాథం, ముక్తార అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తరువు 25,68 ప్రకారం జీఎస్టీ ఉపాధ్యాయులకు పరీక్షలతో నిమిత్తం లేకుండా 12 సంవత్సరాల ఏఏఎస్ వర్తింపజేయాలని అన్నారు. అయితే ఖజానా శాఖ బిల్లులను నిరాకరించడానికి ఏపీటీఎఫ్ తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. వెంటనే జీఎస్టీ ఉపాధ్యాయుల బిల్లులను అనుమతించాలని కోరారు.

కురబల ఐక్యత వర్ధిల్లాలి

సర్పంచ్ రోజా శివ శంకర్

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: తంబళ్లపల్లి తాలూకా కురబలకోటలో జరుగు కనకదాసు 135వ జయంతి ఉత్సవాలకు బైరెడ్డిపల్లి మండలంలోనీ గ్రామాల నుండి కురబ కులానికి చెందిన వారు వేడుకలతో పాల్గొనాలని సర్పంచ్ రోజా శివశంకర్ కోరారు. బాణాసంచా పేలుళ్లతో బైరెడ్డిపల్లి చెక్‌పోస్టు కూడలి వద్దకు చేరుకొని వాహనాల్లో తంబళ్లపల్లికి బయలుదేరి వెళ్లారు. వెంకటేష్ గౌడు, ఎంపిటిసి సభ్యులు జగదీష్ గౌడు, పాతూరు చిదంబరం, తదితరులు తరలివెళ్లారు.

మాస్కుల వాడకంపై అవగాహన

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం: ప్రతిఒక్కరూ మాస్కులు ధరించి పరిశుభ్రతను పాటిస్తూ జాగ్రత్తలు వహించి కోవిడ్ మహమ్మారిని తరిమి కొడదామని శ్రీరంగంరాజపురం వైద్యాధికారి డాక్టర్ పల్లవి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని అన్ని సచివాలయాలు, ఉప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, పంచాయతీల పరిధిలోని గ్రామస్తులకు కోవిడ్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటుందని, కోవిడ్ లక్షణాలు కనిపిస్తే ప్రభుత్వ ఆసుపత్రికి సమాచారం అందించాలన్నారు. ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సందీప్ రాజ్, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏ ఒక్కరికీ పింఛను, రేషన్ రద్దు కాదు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి పేద వాళ్లకు సంక్షేమ ఫలాలు అందాలనే ఉన్నత లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రతిపక్ష పార్టీ నాయకులు ఉద్దేశం పూర్వకంగా పెన్షన్లు రేషన్ కార్డులను రద్దు చేస్తున్నట్లు ప్రజలలో అభద్రతా భావాలను నింపుతున్నారని, ఏ ఒక్కరికీ పింఛన్, రేషన్ కార్డులను రద్దు చేయబోమని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ ఆర్. శిరీష స్పష్టం చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు బిల్లులు, మీటర్లు, 6 స్టెప్ వాలిడేషన్ వంటి వాటిని పరిశీలించేందుకు మాత్రమే లబ్ధిదారులకు నోటీసులు ఇచ్చామని, ఆరు నెలల కాలం పాటు పెన్షన్, రేషన్ కార్డులపై వెరిఫికేషన్ జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి నియోజకవర్గ పరిధిలో ఏ ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందకుండా పోయే ప్రసక్తే లేకుండా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపిస్తున్నారన్నారు. కార్పొరేటర్ ఎస్ కే బాబు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో కనీసం ఒక పింఛను గాని, రేషన్ కార్డు పొందాలన్నా జన్మభూమి కమిటీ సిఫార్సు లేనిదే జరిగేది కాదన్నారు. గత ప్రభుత్వం ప్రజా సాధికార సర్వేలో చేసిన పొరపాట్లతో ప్రజలు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందలేక పోతున్నారని, ఆ లోటు పాట్లను సరిదిద్ది ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందడానికి చేసే ప్రయత్నంలో భాగంగానే నోటుసులు ఇచ్చి వెరిఫై చేస్తున్నామని, దీన్ని ప్రతిపక్ష పార్టీలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. కార్పొరేటర్లపై వస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపితే స్పాట్‌లో రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలకు పారదర్శకంగా పాలన అందిస్తున్న తమపై బురదజల్లడం సరికాదన్నారు. కొత్త పింఛన్లు ఆయా వార్డు కార్పొరేటర్లు దగ్గరుండి పంచుతామని, కొత్త నగరపాలక సంస్థ పరిధిలో 700 కొత్త పింఛన్లు మాంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

'దళిత గిరిజనులకు న్యాయం చేయండి'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దళితులు, గిరిజనులు అభివద్ధి చెందాలని 1982లో ప్రస్తుతం తిరుపతి జిల్లా నగిరి నియోజకవర్గ పరిధిలోని వడమాలపేట మండలం పాదిరేదు అరణ్య గ్రామ లెక్కదాఖల భూముల్లో కో-ఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీ ద్వారా 189 మంది ఎస్సీ, ఎస్టీలకు 288 ఎకరాల బంజరు భూమిని ఇచ్చి చదును చేసుకుని జీవనం కొనసాగించాలని అప్పటి పుత్తూరు తాలూకా తహశీల్దార్ టైటిల్ డీడ్, అడంగల్ రికార్డులలో లబ్ధిదారుల పేర్లను నమోదు చేశారని, నేడు ఈ భూములలో 100 ఎకరాలను వేరే ఇతర సామాజిక వర్గం వారికి తాహశీల్దార్ రోశయ్య, వీఆర్వో బాబు నాయుడు మార్చేసారని వీసీకే పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. ప్రభు ఆరోపించారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ 100 ఎకరాల భూములను తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులకు కేటాయిస్తూ ఇటీవల నిర్ణయం తీసుకున్నారన్నారు. అయితే గతంలో లబ్ధిదారులుగా ఉన్న వాటికి ప్రస్తుతం నష్ట పరిహారం ఇచ్చే ప్రక్రియ జరుగుతోందన్నారు. నిజమైన లబ్ధిదారులను పక్కనబెట్టి బినామీ పేర్లతో 100 ఎకరాల్లో వీఆర్వో బాబు నాయుడు సషించిన వారికి లబ్ది చేకూరేలా ఏర్పాట్లు చేశారన్నారు. దీనిపై 2019 నుండి అనేక సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేసిన పరిష్కారం జరగలేదన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రికి, సీసీఎల్ఏ, జాతీయ, రాష్ట్రాల ఎస్సి కమిషన్, ఎస్టీ కమిషన్‌కు, జిల్లా కలెక్టర్లుకు, ఏసీబీ అధికారులకు రిజిస్టర్డ్ పోస్టులు ద్వారా సమాచారం అందించాం. విఆర్వో బాబు నాయుడు బినామీలైన కాకి వెంకటేసులు, మునిబాబు, కాకి చెంగలరాయులు, నందయ్య, రామయ్య, గోపి చుక్కా శేఖర్, ఉమాపతిలపై చర్యలు తీసుకొని క్రిమినల్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వీరిని అడ్డుపెట్టుకుని వీఆర్వో బాబునాయుడు లబ్ధిదారుల నుండి ముందస్తు చెక్కులు తీసుకొని తన వద్ద ఉంచుకొని, జనవరిలో విదేశాలకు వెళ్లే ప్రయత్నంలో బాబు నాయుడు ఉన్నారన్నారు.

క్రైం న్యూస్

విద్యుదాఘాతంతో మహిళ మృతి

కరెంట్ షాక్‌తో మరణించిన గీత

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని మాంబేడు పంచాయతీ పరిధిలోని ధర్మాచెరువు ఎస్సీ కాలనీలో విద్యుదాఘాతానికి గురై ఓ వివాహిత మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల తెలిపిన వివరాల మేరకు ఎస్సీ కాలనీ సమీపంలోని మామిడి తోటలో పశువులు మేపుతూ ప్రమాదవశాత్తూ వేలాడుతున్న విద్యుత్ తీగలు చేతికి తగిని కరెంట్ షాక్‌తో గీత (27) అక్కడిక్కడే మరణించిందని తెలిపారు. మతురాలికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. భర్త మోహన్ బతుకు తెరువు కోసం లారీకి డ్రైవర్‌గా పనిచేస్తున్నారు.

అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

కారుతో పాటు మద్యం స్వాధీనం

ప్రజాశక్తి- పలమనేరు: కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని మంగళవారం పలమనేరు ఎస్సై సుబ్బారెడ్డి అరెస్టు చేశారు. ఆయన మాట్లాడుతూ సిఐ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పలమనేరు సమీపంలోని వాహనాలు తనిఖీలు భాగంగా ముందస్తు సమాచారం మేరకు బైరెడ్డిపల్లి మండలం కమ్మనపల్లెకు చెందిన నారాయణప్ప కుమారుడు చరణ్ (24) కారులో మద్యం తరలిస్తూ పట్టుబడ్డారని తెలిపారు. ఈమేరకు అతని వద్ద నుండి రూ.33705లు విలువచేసే 10 కేసుల (960 టెట్రా ప్యాకెట్లు), రూ.3లక్షలు విలువచేసే ఓ కారును స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సుబ్బారెడ్డి తెలిపారు.

కర్ణాటక మద్యం కలిగిన వ్యక్తి అరెస్ట్

బంగారుపాళ్యం: కర్ణాటక మద్యం కలిగిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు ఎస్సై మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని కీరమంద గ్రామంలో లక్ష్మయ్య 30 బాటిళ్ల కర్ణాటక మద్యం కలిగి ఉండటంతో అతనిని అదుపులో తీసుకొని విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్టు తెలిపారు. ఈదాడులలో హెడ్‌కానిస్టేబుల్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి- సోమల సదుం మండలం చెరుకువారిపల్లె గ్రామసమీపంలోని సబ్‌స్టేషన్ వద్ద మంగళవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో సోమల మండలం 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీ శీలంవారిపల్లె మాలపల్లెకు చెందిన వసంత కుమార్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వసంత కుమార్ వేగంగా వచ్చి ఢీకొనడంతో కుడికాలు పూర్తిగా తెగిపడిపోయింది. దీంతో సమీపంలోని ప్రజలు హుటాహుటిన పీలేరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ఆపై మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. విషయం తెలిసిన వెంటనే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీ సర్పంచ్ సిద్దులమ్మ రుయా ఆసుపత్రికి వెళ్లి గాయపడ్డ వసంత కుమార్ కుటుంబీకులకు రూ.5000ల ఆర్థిక సహాయాన్ని ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం అందజేశారు. ప్రమాద సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

IN THE COURT OF THE IXTH ADDL. DISTRICT JUDGE,CHITTOOR
O.S.No. 27 of 2019

Between :
Pattyam Chiranjeevi ...Plaintiff
And
1.V.Balakrsihnama Naidu
2.Sidda Gopinath
..Defendants

SUMMONS TO DEFENDANTS NO.1 AND 2

To
D1. V.Balakrishnama Naidu
S/o V.Ventamuni Reddy, D.No.3-454, Pagadamanu Street,Greamspet,Chittoor
D2. Sidda Gopinath
S/o Sidda Ramaiah, D.No.3-454, Pagadamanu Street,Greamspet,Chittoor
Sir,
Please take notice that the above suit filed by the plaintiff against both of you and same is posted to 28-01-2023 for your apperance. Therefore please appear before the above said hon'ble court on **28-01-2023 at 10.30 A.M** when the matter is called, either in person or through an Advocate and file your objections if any. Failing which the matter will be decided exparte.
//BY ORDER OF THE COURT//
Sd/- QADEER AHMED
Advocate,Chittoor

IN THE COURT OF THE IX th ADDL.
DISTRICT & SESSIONS JUDGE CHITTOOR
E.A. No. 164 /2022
L.A. No. 1919/2019
CC. No. 667/2018-IVth ADM, Court, Chittoor
E.P.No.22/2021

Between:
A. Samu ... Decree Holder
And:
V. Dasaradha ... Judgment Debtor

NOTICE TO J.Dr

V. Dasaradha, S/o.Venkatappa, residing at Yalakallu Village, V. Kota Mandal, Chi ttoor District, AP,
sir,
The above EP No.22 of 2021 and LA.No.1919/ 2019 in CC.No.667 of 2019, filed by the D.Hr against the J.Dr for realisation of EP amount is posted to 29-12-2022 for your appearance before the above said court. Hence you are hereby directed to appear before the above said court either in person or through advocate by 10.30 AM on 29-12-2022, failing which the matter will be decided ex-parte.
C. Harikrishna, B.Sc, LL.B.,
A. VijayaKumar, B.Sc., LL.B
Advocate for D.Hr
Cell No. 7013556762.